**<u>పత్రికా ప్రకటన</u>**

**తేదీ.25-01-2017.**

# <u>శాంతి భద్రత పరిరక్షణ దృష్ట్యా నగరంలో 144వ సెక్షన్</u>

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొన్ని అసాంఘిక మరియు అరాచక శక్తులు దేశంలో అలజడి సృష్టించవచ్చని కొన్ని భద్రతా సంస్థలు ఇచ్చిన అప్రమత్త ప్రకటన నేపథ్యంలో, ప్రజల శాంతి భద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రకాశం బ్యారేజ్, దాని చుట్టు ప్రక్కల ప్రాంతాలు మరియు నగరంలోని ఇతర సున్నితమైన ప్రదేశాలలో ది.26.01.2017న **<u>144వ సెక్షన్‌ను విధించడం జరిగింది.</u>**

ప్రజల శాంతి భద్రతల దృష్ట్యా మరియు అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అరికట్టడానికి ప్రజలందరూ పోలీసు శాఖకు సహకారం అందిస్తారని కోరుతున్నాము. ముఖ్యంగా విద్యార్థులు, యువత కొన్ని ప్రకటనలకు స్పందించి చేపట్టే కార్యక్రమాలను అవకాశంగా తీసుకుని కొంత మంది అరాచక శక్తులు విధ్వంసం సృష్టించడానికి ఉపయోగించే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ తమ వంతుగా సహకారం అందిస్తారని కోరుతున్నాము.

--xx--